వార్డులన్నింటినీ అభివృద్ధి చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, జూన్ 14 : వార్డులన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేద్దామని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం పురపాలక సంఘం సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రగతిలో మరింత ముందుకు తీసుకెళ్దామన్నారు. ఆయా వార్డుల వారీగా అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు. ప్రతి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేద్దామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కె.ప్రసన్నలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు అర్చన, తబసుమ్, కిరణ్‌కుమార్, రవీంద్ర, నాగేశ్వర్, వెంకటేశ్, జి.రాములమ్మ, సుల్తానా, శ్రీనివాస్, కృష్ణ, మునీర్, కో-ఆప్షన్ సభ్యులు సానియా సుల్తానా, ముకుంద శేఖర్, ముజమిల్, నాయకులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, తాహెర్‌అలీ, మేనేజర్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు తోపుడుబండ్లు

ప్రతి వార్డుకు చెత్త సేకరణ కోసం తోపుడు బండ్లను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, వైస్ చైర్పర్సన్ కె.ప్రసన్నలక్ష్మి, కమిషనర్ వెంకటయ్యలు అందజేశారు. ప్రతి వార్డుకు ఒకటి చొప్పున ఈ తోపుడు బండ్లు అందజేశామని, చెత్త సేకరణకు వాటిని ఉపయోగిస్తారన్నారు. తద్వారా చెత్త సేకరణ మరింత సులభతరమవుతుందని వారు పేర్కొన్నారు.

మండల అభివృద్ధే ధ్యేయంగా సాగుతాం

యాలాల, జూన్ 14 : మండల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోకట్ గ్రామంలోని టీఎస్ఆర్‌జేసీ పాఠశాల, కళాశాలలో వంట సామగ్రిని పాఠశాల కమిటీ మెంబర్ సురేశ్, గంగా అరుణ ఫౌండేషన్ ప్రతినిధి జానకీరాం, ప్రిన్సిపల్ శ్రీదేవిలతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గంగా అరుణ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టీఎస్ఆర్‌జేసీ కళాశాలలో వంట సామగ్రిని ప్రారంభిస్తున్న ఎంపీపీ బాలేశ్వర గుప్తా

హెచ్ఎం జనార్దన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

కులకచర్ల, జూన్ 14 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ రెడ్డిని శుక్రవారం ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న హెచ్ఎం పోస్టు భర్తీ కావడంతో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దేముల్ : మండల కేంద్రంలోని పీఎస్‌లో విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు

మర్పల్లి : పంచలింగాలలో విద్యార్థుల అక్షరాభ్యాసంలో ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

పెద్దేముల్, జూన్ 14 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన లభిస్తున్నదని పెద్దేముల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కారు బడుల్లోనే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటలక్ష్మి, రాధ, నఫీజ్ సుల్తానా, సంగీత, అంగన్‌వాడీ టీచర్ రేణుక పాల్గొన్నారు.

పంచలింగాలలో..

మర్పల్లి : మండలంలోని పంచలింగాల యూపీఎస్‌లో శుక్రవారం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు, సీఆర్పీ మల్లేశం, పాఠశాల చైర్పర్సన్ శ్యామలమ్మ, ఉపాధ్యాయురాలు శోభారాణి, షబానా, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, శోభారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

సోమన్‌గుర్తిలో..

పూడూరు : పాఠశాలల్లో చేరిన ప్రతి చిన్నారికి అక్షరాభ్యాసం చేస్తున్నట్లు ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు అంజిలయ్య, వెంకటేశం పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమన్‌గుర్తి ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్మిషన్ అయిన పిల్లలకు ఉచితంగా పలకలు, పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, దుస్తులు అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ స్వప్న, ఉపాధ్యాయులు సంగీత,అశోక్, నవీన్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ అరుణ దేవి,ప్రభావతి, వీఏవో రమాదేవి తదితరులు ఉన్నారు.

పీరంపల్లిలో..

కులకచర్ల : మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశివర్ధన్ విద్యార్థులకు సొంతడబ్బులతో నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నక్క నర్సింహులు, చింతకాయల వెంకటయ్య, నర్సింహులు, నంచర్ల మొగులయ్య, బిచ్చపు సత్యయ్య, కమ్మరి రమేశ్, చింతకాయల నర్సింహులు, ఎర్రం శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకట్‌రాములు, శ్రీశైలం, హన్మంతు, బాబు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతకాయల జంగయ్య పాల్గొన్నారు.

పూడూరు: సోమన్‌గుర్తి పాఠశాలలో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

కులకచర్ల : పీరంపల్లిలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎంశశివర్ధన్

దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ

బొంరాస్‌పేట, జూన్ 14 : కొడంగల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ఎనిమిది మంది దివ్యాంగులకు అలింకో సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. లగచెర్ల గ్రామానికి చెందిన ఇద్దరికి, పోలిరెడ్డిపల్లిలో ఇద్దరికి, పోలేపల్లి, గౌరారం, బురాన్‌పూర్ తండా, ఈజీపూర్, మీర్జాపూర్, గుండాల గ్రామాలకు చెందిన ఒక్కొక్కరికి వీటిని అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బొంరాస్‌పేట నైబర్‌హుడ్ కేంద్రం సీసీ అజీజ్, సీఆర్పీ మాడమ్మ మాట్లాడుతూ.. దివ్యాంగులకు అందజేసిన ట్రై సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అలింకో సంస్థ పంపిణీ చేసిన ట్రై సైకిళ్లు

దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

బొంరాస్‌పేట, జూన్ 14 : దోమల నిర్మూలనకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫైలేరియా కొడంగల్ సబ్ యూనిట్ అధికారి పకీరప్ప, బొంరాస్‌పేట పీహెచ్‌సీ సీహెచ్‌వో శివరాజ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు పర్యటించి లార్వా సర్వే నిర్వహించారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు పెరిగే అవకాశం ఉందని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు కుడితే మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాధిక, పున్నమ్మ పాల్గొన్నారు.

లార్వా సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఊరూరా మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల సర్వే

కులకచర్ల : ముజాహిద్‌పూర్‌లో మిషన్ భగీరథ నల్లా సర్వేను పరిశీలిస్తున్న ఎస్ఈ ఆంజనేయులు, డీఈ సుబ్రహ్మణ్యం

కులకచర్ల, జూన్ 14 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్‌లో ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ నల్లాల వివరాల సర్వేను మిషన్ భగీరథ ఎస్ఈ ఆంజనేయులు, డీఈ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సంతోశ్‌కుమార్ నిర్వహిస్తున్న సర్వేను యాప్‌లో ఎలా నమోదు చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటిని సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వే పూర్తి చేయాలి

దోమ, జూన్ 14 : మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని దోమ ఎంపీడీవో మహేశ్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ కుళాయి కనెక్షన్‌లను పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వీవోఏలతో కలిసి ఎంపీడీవో ఇంటింటికీ తిరిగి నల్లా కనెక్షన్ల సర్వే చేపట్టారు. దోమలో 12,169 నల్లా కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు 4,164 నల్లా కనెక్షన్లను గుర్తించారని తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరుగకుండా 2, 3 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట వీవోఏలు భాగ్యలక్ష్మి, మాధవి తదితరులు ఉన్నారు.

గోపాల్‌పూర్‌లో..

పెద్దేముల్ : మండల పరిధిలోని గోపాల్‌పూర్ పంచాయతీలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఐదు రోజుల నుంచి చేస్తున్న ఇంటింటి సర్వే పూర్తి చేశామని పంచాయతీ కార్యదర్శి సంగీత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలోని గోప్లాపూర్‌లో ఇంటింటికీ వెళ్లి నల్లా కనెక్షన్ ఉందా? నీళ్లు వస్తున్నాయా? తదితర వివరాలు సేకరించామని తెలిపారు. గ్రామంలో ఉన్న 276 ఇండ్లకు వెళ్లి సర్వే చేశామన్నారు. వివరాలు ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేశామన్నారు. కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.

ఇరువురు యువకుల ఆత్మహత్య

బొంరాస్‌పేట, జూన్ 14 : అధిక మొత్తంలో జ్వరం మాత్రలు మింగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మెట్లకుంటలో జరిగింది. ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాలు.. మెట్లకుంట గ్రామానికి చెందిన పల్లెగడ్డ మహేశ్(32) జ్వరంతో బాధపడుతున్నాడు. గురువారం తాగిన మైకంలో అధిక మొత్తంలో జ్వరం మాత్రలు మింగాడు. అవి విషతుల్యం కావడంతో మహేశ్ మృతిచెందాడు. శుక్రవారం మృతుడి భార్య యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ కలహాలతో..

పూడూరు : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాలు... మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామానికి చెందిన వడ్డె మహేందర్ (24)కు భార్యతో మనస్పర్థలు ఉన్నాయి. దీంతో ఆయన భార్య తల్లిగారింటికి వెళ్లి వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ ఇరు కుటుంబీకుల పెద్దలు కలిసి ఇద్దరికి నచ్చజెప్పి పంపారు. అయితే భార్య రాకపోవడంతో ఆమె బంధువులు మహేందర్‌పై దురుసుగా ప్రవర్తించారని మనస్తాపం చెంది ఇంట్లోనే ఉరేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కొత్తపల్లిలో విచారణ నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులు

చిరుత దాడి చేసిందంటూ ప్రచారం

- రాత్రి వేళ చిరుత కోసం గాలించిన గ్రామస్తులు
- చిరుత ఆనవాళ్లు లేవని తేల్చిన అటవీశాఖ అధికారులు

కులకచర్ల, జూన్ 14 : చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లిలో గురువారం రాత్రి చిరుత ఓ వ్యక్తిపై దాడి చేసిందంటూ ప్రచార మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. కొత్తపల్లికి చెందినపెంటల శేఖర్ గురువారం రాత్రి 10.30 గంటలకు గ్రామంలో ఎస్టీ హాస్టల్ గృహం వెనుకాల ఉన్న చెట్ల పొదల దగ్గరకు బహిర్భూమికి వెళ్లాడు. కొద్ది సేపటికి అతనికి ఎంతో పెద్ద శబ్దం రావడంతో అక్కడి నుంచి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో చిరుత దాడి చేసిందంటూ గట్టిగా అరిచి అక్కడి నుండి తప్పించుకుకొని గ్రామంలోకి పరిగెత్తాడు. దీంతో జంతువు దాడిలో శేఖర్ చేతికి గాయాలయ్యాయి. ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయడంతో సోషల్ మీడియాలో చిరుత యువకుడిపై దాడి చేసిందంటూ ప్రచారం నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. గ్రామస్తులతో విచారాణ నిర్వహించారు. జంతువు ఆనవాళ్లను పరిశీలించారు. దీంతో చిరుత సంచారం చేసినట్లు ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదని శేఖర్‌పై దాడి చేసింది చిరుత కాకపోవచ్చునని, గుర్తు తెలియని జంతువు ఉంటుందని తెలిపారు. పుకార్లు నమ్మవద్దని ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అటవీ శాఖ ఎఫ్ఆర్ఓ మగ్బూల్‌హుస్సేనీ, డివిజినల్ రేంజ్ ఆఫీసర్ సుమలత, సెక్షన్ అధికారి జాకీరుద్దీన్, అటవీ శాఖ బీట్ అధికారులు ఆంజనేయులు, ఉదయేశ్వర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో జర్నప్ప, సిబ్బంది

పెద్దేముల్, జూన్ 14 : మండల ప్రజలు ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జర్నప్ప తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో రమేశ్‌కుమార్‌తో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల వారీగా గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంట్ బిల్లులకు సంబంధించి అప్‌డేట్ కోసం వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. సేవా కేంద్రం ఇన్‌చార్జిగా సీనియర్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్‌ను నియమించామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రఘు శేషు, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీనివాస్, శ్రీశైలం, సిబ్బంది పాల్గొన్నారు.

హద్దులు తేలేవరకు పనులు ఆపేయండి

చర్చించుకుంటున్న ఇరు రాష్ట్రాల అధికారులు

రైతులకు తేల్చి చెప్పిన అటవీ శాఖ అధికారులు

బషీరాబాద్, జూన్ 14 : రెండు రాష్ట్రాల (తెలంగాణ- కర్ణాటక) సరిహద్దులు తేలే వరకు రైతులు విత్తనాలు, భూమి చదను చేసే పనులు ఆపేయలంటూ తాండూరు ఎఫ్ఆర్వో శ్యామ్‌సుందర్‌రావు ఇరు రాష్ట్రాల రైతులకు తేల్చి చెప్పారు. శుక్రవారం మైల్వార్ రిజర్వు ఫారెస్టులో కర్ణాటక రైతులు చెట్లను నరికి వేసి అటవీ భూమిని ఆక్రమించారని సమీప గ్రామాల రైతులు అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో శుక్రవారం ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులు తమ తమ రికార్డుల ఆధారంగా ప్రాథమిక విచారణ చేపట్టారు. సర్వేలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రైతులు, అటవీ శాఖ వారు తమ భూభాగంలోకి వచ్చారని కర్ణాటక అధికారులు, లేదు కర్ణాటక రైతులే తమ భూభాగంలోకి వచ్చి అక్రమంగా చెట్లు నరికి అటవీ భూమిని చదను చేసి విత్తనాలు వేస్తున్నారని తెలంగాణ అటవీ శాఖ అధికారులు, రైతులు వాపోతున్నారు. ఇరు రాష్ట్రాల అధికారులు, రైతులు వాగ్వాదం చేసుకున్నారు. దీంతో ఎఫ్ఆర్వో శ్యామ్‌సుందర్‌రావు జోక్యం చేసుకొని ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు కూర్చుని మాట్లాడిన తర్వాత అధికారుల ఆదేశాల మేరకు సంయుక్త సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించే వరకురెండు రాష్ట్రాలకు చెందిన రైతులు ఎలాంటి పనులు చేయరాదని సూచించారు. కార్యక్రమంలో ఏడీ సర్వేయర్ రాంరెడ్డి, జిల్లా, డివిజన్ సర్వేయర్లు శివకుమార్, శ్రీహరి, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పూడూరు, జూన్ 14 : పూడూరు నుంచి గొంగుపల్లి రహదారి పక్కనే అసైన్డ్ భూమి ఉందంటూ రోడ్డునే కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పూడూరు శివారులోని సర్వే నంబర్ 323లో 3 ఎకరాలు ప్రభుత్వ అసైన్డ్ భూమి అని, ఎవరూ కబ్జాకు పాల్పడరాదని రెండేండ్ల క్రితం రెవెన్యూ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. రెండు రోజుల నుంచి గ్రామానికి చెందిన కొందరు ఆ భూమిలో మొక్కలు నాటుతూ కబ్జాకు యత్నిస్తున్నారని రైతు చాకలి పాండు తెలిపారు. గతంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

నవీన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీకి సన్మానం

బొంరాస్‌పేట, జూన్ 14 : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటాలో ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నవీన్‌రెడ్డిని శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని అభినందించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, తాలుకా సేవాలాల్ సంఘం అధ్యక్షుడు దేశ్యా నాయక్, మాజీ వైస్ ఎంపీపీలు నారాయణ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీలు జగదీశ్, నర్సింహులు, హీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డీఈవో కార్యాలయంలో..

ధ్రువపత్రాల పరిశీలన

ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రమోషన్ల కోసం

డీఈవో రేణుకాదేవి

వికారాబాద్, జూన్ 14 : జిల్లాలోని ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు డీఈడీ, టీటీసీ అర్హత ఉన్న వారు శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా విద్యాశాఖాకారి కార్యాలయంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రమోషన్ల కోసం ధ్రువపత్రాలను పరిశీలిస్తామని డీఈవో రేణుకాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్సీ 2003 వరకు నియామకమైన డీఈడీ, టీటీసీ అర్హత న్న ఎస్‌జీటీ ఉపాధ్యాయులు ఒరిజినల్ సర్వీస్ రిజిస్టర్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంకు కార్డు, జాయినింగ్ ఆర్డర్ ఒక సెట్ జిరాక్స్ కాపీ తీసుకు రావాలన్నారు. సంబంధిత ఫార్మాట్‌తో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

సామాజిక తనిఖీపై నేటి నుంచి గ్రామసభలు

బొంరాస్‌పేట, జూన్ 14 : మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న 13వ విడుత సామాజిక తనిఖీపై శనివారం నుంచి ఈ నెల 23వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. 15న రోటిబండతండా, సాలిం డాపూర్, లోతుకుంటతండా, 16న మదన్‌పల్లి, దుప్‌చెర్ల, నాగిరెడ్డిపల్లి, బురాన్‌పూర్, నాందార్‌పూర్, ఏర్పుమళ్ల, చౌదర్‌పల్లి, కూబ్యానాయక్‌తండా, 17న దుద్యాల, 18న నాస్కంపల్లి, బొట్లవానితండా, బాపన్‌చెరువుతండా, చెట్టుపల్లితండా, సత్తుర్‌కుంటతండా, 19న మదన్‌పల్లితండా, గట్టెగానితండా, ఎక్కచెరువుతండా, టేకులగడ్డతండా, 20న బుర్రితండా, మెట్లకుంట, వడిచెర్ల, ఈర్లపల్లి, లింగన్‌పల్లి, లగచెర్ల, మేడిచెట్టుతండా, 21న సూర్యానాయక్‌తండా, సాగారంతండా, 23న జానకంపల్లి, కొత్తూరు, ఎనికేపల్లి, మూడుమామిళ్లతండా, గౌరారం, రేగడిమైలారం, తుంకిమెట్ల, ఎన్నెమీదితండా(కొత్తూరు), ఎన్నెమీదితండా(వడిచెర్ల), అల్లికాన్‌పల్లి, బొంరాస్‌పేట, మహాంతిపూర్, హంసాన్‌పల్లి, కాకర్లగండితండా, బాపల్లితండాల్లో గ్రామసభలు నిర్వహించి ఉపాధి పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ నివేదికలను చదివి వినిపిస్తారని ఏపీవో తెలిపారు. 24న బొంరాస్‌పేటలో మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు మల్లికార్జున్ తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో ప్రజలు, కూలీలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

19న మండల సర్వసభ్య సమావేశం

మర్పల్లి, జూన్ 14 : మర్పల్లి మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజమల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ లలితారమేశ్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో ఉదయం 11 గంటల వరకు హాజరు కావాలని కోరారు.

PUBLIC NOTICE

Know All General Public/ Banks/ Financial institutions, etc., hereby informed that my client **Sri Sureshkumar D. Choudhary**, S/o. Dineshkumar Jeevaji Choudhary, R/o. Ramanthapur, Hyderabad, Mobile No.**9885764996** has entered Agreement of Sale, dated. 08.06.2024 with 1. **Sri Madam Venkatesh,** S/o. Rangaswamy and 2. **Smt. Madam Ramadevi,** W/o. Venkatesh both R/o.H.No.3-11-74/A, RTC Colony, LB Nagar, Saroornagar Mandal, R.R. District and who are the registered ASGPA holders of Sri Bonala Venkatesh, S/o. Sri Laxmaiah, R/o. Plot No.41, Road No.4, Kothapet Road, New Nagole, Uppal Mandal, Medchal-Malkajgiri District to purchase their owned and possessed plot i.e., **part of Plot No.635 (Eastern part) admeasuring 200 Sq. yards., in Sy. Nos. 454 to 458, situated at Tarakarama Nagar Colony, Taramathipet Village, Abdullapurmet Mandal under Peddamberpet Municipality, Rangareddy District** and Bounded by North: Plot no:636, South: 66'wide Z.P.Road Hayathnagar to Pocharmpally, East: 25'wide road, West: Plot No: 635 western part and further my client also paid substantial amount towards advance and part sale consideration.

If any person/s, Bank/s, Financial institution/s, etc., whoever it may be if having any objections, claims whatsoever for the above said transaction and property, they shall contact the undersigned with documentary proof **within 7 days** from the date of this public notice. The objections thereafter shall not be entertained and my client shall proceed further to complete the sale transaction.

Sd/- **T. UMADHAR RAO**, ADVOCATE,
HNO.2-1-210, PLOT NO: 25,
ROAD NO:2, VENKATARAMANA COLONY,
MAMATHANAGAR, HYD. CELL -9246342374

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **REDDY REDDY VENKAT REDDY, S/o.** Reddy Reddy Yadava Reddy, R/o. H.No. 8-37, Narsaipally, Kolkulpalle, R.R. Dist., T.S. My Name in My Old Passport mentioned as REDDYDI VENKAT REDDY, My Aadhar Card, PAN Card mentioned as REDDY REDDY VENKAT REDDY. That REDDYDI VENKAT REDDY and REDDY REDDY VENKAT REDDY, both Names are belongs to one and same person. My correct Name is REDDY REDDY VENKAT REDDY.

NT-Jella

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.